**తేదీ: జులై 16, 2018**

**నవోదయ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., నాగ్‌పూర్, మహారాష్ట్రకు**
**రిజర్వ్ బ్యాంక్ జారీచేసిన ఆదేశాలు అక్టోబర్ 15, 2018 వరకు పొడిగింపు**

నవోదయ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు, రిజర్వ్ బ్యాంక్ మునుపు జారీచేసిన ఆదేశాలు, మరొక మూడు నెలలు పొడిగించబడ్డాయి. ఈ ఆదేశాలు ఇప్పుడు అక్టోబర్ 15, 2018 వరకు (సమీక్షకులోబడి) అమలులో ఉంటాయి.

సబ్-సెక్షన్ (1), సెక్షన్ 35A, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) తమకు దఖలుపరచబడ్డ అధికారాలతో ఈ ఆదేశాలు జారీచేయబడ్డాయి. ఆదేశాల ప్రతి, ప్రజల సమాచారంకొరకు, నవోదయ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో ప్రదర్శించబడినది.

రిజర్వ్ బ్యాంక్ ఈ ఆదేశాలు జారీచేసినంత మాత్రాన, బ్యాంకుయొక్క అనుమతి రద్దుచేసినట్లు భావించరాదు. బ్యాంక్, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేవరకు, కొన్ని నిబంధనలతో, బ్యాంకింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉంటుంది. పరిస్థితులకు అనుసారంగా, రిజర్వ్ బ్యాంక్, ఈ ఆదేశాలలో మార్పులుచేయవచ్చు.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/142**